01-10-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరు చాలా ఉన్నతమైన జాతికి చెందినవారు. మీరు బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవ్వాలికనుక అశుద్ధమైనవికారీ అలవాట్లను సమాప్తంచేసుకోవాలి. "

ప్రశ్న :- ఈ చదువుకు ఏ విషయంతో సంబంధం లేదు ?

జవాబు :- ఈ చదువుకు డ్రస్సు మొదలైన వాటితో సంబంధం లేదు. ఇందులో డ్రస్సు మార్చుకునే మాటే లేదు. తండ్రి ఆత్మలను చదివిస్తారు. ఇదిపాత శరీరమని ఆత్మకు తెలుసు. దీనికి ఎలాంటి తక్కువ వెల గల వస్త్రాలు ధరింపచేసినా పర్వాలేదు. ఇప్పుడు శరీరం, ఆత్మ రెండూ నల్లగా(పతితంగా) ఉన్నాయి. తండ్రి నల్లగా ఉన్నదానినే తెల్లగా(పవిత్రంగా) చేస్తారు.

ఓంశాంతి. ఆత్మిక పాఠశాలలో ఆత్మిక తండ్రి ముందు ఆత్మిక పిల్లలు కూర్చునిఉన్నారు. ఇది దైహిక పాఠశాల కాదు. ఆత్మిక పాఠశాలలో ఆత్మిక తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు రాజయోగాన్ని నేర్పిస్తున్నారు. మనము మళ్ళీ నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు లేక దేవీ దేవతా పదవిని ప్రాప్తి చేసుకునేందుకు ఆత్మిక తండ్రి ముందు కూర్చున్నామని మీకు తెలుసు. ఇది క్రొత్త విషయం. ఒకప్పుడు లక్ష్మీనారాయణుల రాజ్యముండేదని, వారు డబల్ కిరీటధారులుగా ఉండేవారని కూడా మీకు తెలుసు. ప్రకాశ కిరీటం, రత్న జడిత కిరీటం రెండూ ఉండేవి. మొట్టమొదట ప్రకాశ కిరీటముంటుంది. ఎవరు ఉండి వెళ్ళారో వారికి తెల్లటి ప్రకాశాన్ని చూపిస్తారు. ఇది పవిత్రతకు గుర్తు. అపవిత్రులకు ఎప్పుడూ ప్రకాశాన్ని చూపించరు. మీరు ఫోటో తీసుకున్నప్పుడు అందులో ప్రకాశాన్ని చూపించేందుకు వీలు లేదు. ఇది పవిత్రతకు గుర్తుగా ఇస్తారు. ప్రకాశం మరియు అంధకారం. బ్రహ్మ పగలు ప్రకాశం, బ్రహ్మ రాత్రి అంధకారం. అంధకారం అనగా అతనికి ప్రకాశం ఉండదు. తండ్రియే వచ్చి పతితులను అనగా ఎవరైతే పూర్తి నల్లగా అయిపోయారో వారందరినీ పావనంగా చేస్తారని మీకు తెలుసు. ఇప్పుడు పవిత్రమైన రాజధాని లేనే లేదు. సత్యయుగంలో ఉండేది. యథా రాజా-రాణి తథా ప్రజా అందరూ పవిత్రంగా ఉండేవారు. అక్కడ ఈ లక్ష్మీనారాయణుల రాజ్యముండేది. ఈ చిత్రము చూపించి మీరు చాలా బాగా అర్థం చేయించాలి. ఇది మీ ముఖ్య లక్ష్యము. అర్థం చేయించేందుకుఇంకా చాలా మంచి చిత్రాలున్నాయి కనుక ఇన్ని చిత్రాలుఉంచబడ్డాయి. మనము ఈ స్మృతియాత్ర ద్వారా తమోప్రధానం నుండి సతోప్రధానంగా అవుతామని, మళ్ళీ ముక్తి-జీవన్ముక్తిలోకి వెళ్తామని మనుష్యులు ఎవ్వరూ వెంటనే అర్థము చేసుకోరు. జీవన్ముక్తి అని దేనిని అంటారో ప్రపంచంలో ఎవ్వరికీ తెలియదు. ఈ లక్ష్మీనారాయణుల రాజ్యము ఎప్పుడుండేదో కూడా తెలియదు. మనము తండ్రి నుండి పవిత్ర దైవీ స్వరాజ్యాన్ని

తీసుకుంటున్నామని ఇప్పుడు మీకు తెలుసు. చిత్రాలను చూపిస్తూ వాటి గురించి చాలా బాగా అర్థం చేయించవచ్చు. భారతదేశంలోనే డబల్ కిరీటధారులను పూజిస్తారు. ఇలాంటి చిత్రాలు సీఢీ(మెట్ల) చిత్రంలో కూడా ఉన్నాయి. వారికి స్థూల కిరీటముంది కానీ ప్రకాశ కిరీటం లేదు. పవిత్రులకే పూజ జరుగుతుంది. ప్రకాశం(లైట్) పవిత్రతకు గుర్తు. ఎవరైనా సింహాసనం పై కూర్చుంటూనే ప్రకాశం వచ్చేస్తుందని కాదు. ఇది పవిత్రతకు గుర్తు. ఇప్పుడు మీరు పురుషార్థులు కనుక మీకు ప్రకాశమునిచ్చేందుకు వీలు లేదు. దేవీ దేవతల ఆత్మ, శరీరం రెండూ పవిత్రంగా ఉంటాయి. ఇక్కడ పవిత్ర శరీరం ఎవ్వరికీ లేదు కనుక ప్రకాశమును ఇవ్వలేము. మీలో కూడా కొందరు పూర్తి పవిత్రంగా ఉంటారు, కొందరు సెమీ(సగం) పవిత్రంగా ఉంటారు. మాయా తుఫానులు చాలా వచ్చినట్లైతే వారిని సెమీ పవిత్రులని అంటారు. కొందరు ఒక్కసారిగా పతితులైపోతారు. మేము పతితుల మయ్యామని స్వయం వారు కూడా అర్థము చేసుకుంటారు. ఆత్మనే పతితంగా అవుతుంది. వారికి ప్రకాశ కిరీటాన్ని ఇవ్వలేము.



మేము ఉన్నతాతి ఉన్నతమైన తండ్రి సంతానమని మీకు తెలుసు కనుక మీలో ఎంత రాయల్టీ ఉండాలి! ఎవరైనా పాకీవాడు ఎమ్మెల్యే గానో, ఎం.పీగానో లేక బాగా చదివి మంచి పొజిషన్ పొందుకుంటే అతను టిప్‌టాప్‌గా తయారౌతాడు కదా. అలా చాలామంది అయ్యారు. భలే జాతి అదే కానీ పొజిషన్(హెూదా) లభించడం వలన నషా పెరిగిపోతుంది. తర్వాత డ్రస్సు మొదలైనవి కూడా అలాగే ధరిస్తారు. అలాగే మీరు కూడా పతితుల నుండి పావనంగా అయ్యేందుకు చదువుతున్నారు. వారు కూడా చదువు ద్వారా డాక్టరు, బ్యారిస్టరు మొదలైనవారిగా అవుతారు. అయినప్పటికీ పతితులే కదా. ఎందుకంటే

వారి చదువు పావనంగా అయ్యేందుకు కాదు. మనము భవిష్యత్తులో పవిత్ర దేవీ దేవతలుగా అవుతామని మీకు తెలుసు కనుక శూద్రతనపు అలవాట్లు సమాప్తమవుతాయి. మమ్ములను పరమపిత పరమాత్మ డబల్ కిరీటధారులుగా తయారు చేస్తున్నారనే నషా ఆంతరికంలో ఉండాలి. మనము శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అవుతాము, తర్వాత మళ్ళీ దేవతలుగా అవుతాము కనుక ఆ అశుద్ధమైన వికారీ అలవాట్లు సమాప్తమౌతాయి. ఆసురీ వస్తువులన్నిటినీ వదిలేయాల్సి ఉంటుంది. పాకీవాని నుండి ఎం.పీగా అయినప్పుడు అతని జీవనపద్ధతి, ఇల్లు మొదలైనవన్నీ ఫస్ట్‌క్లాస్‌గా అయిపోతాయి. వారిది కేవలం ఈ సమయం కొరకే. మనము భవిష్యత్తులో ఏమౌతామో మీకు తెలుసు. మేము ఎలా ఉండే వారము, ఇప్పుడు ఎలా అయ్యాము అని మీతో మీరు మాట్లాడుకోవాలి. మీరు కూడా శూద్ర జాతిలో ఉండేవారు. ఇప్పుడు విశ్వానికి యజమానులుగా అవుతారు. ఎవరైనా ఉన్నత పదవి పొందుకుంటే ఆ నషా ఉంటుంది. మరి మీరు కూడా ఎలా ఉండేవారు? (పతితులు). ఛీ-ఛీ గా ఉండేవారు. ఇప్పుడు మిమ్ములను భగవంతుడు చదివించి అనంత మైన యజమానులుగా చేస్తారు. పరమపిత పరమాత్మ తప్పకుండా ఇక్కడే వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారని మీకు తెలుసు. మూలవతనం లేక సూక్ష్మవతనంలో నేర్పించరు. మీరందరూ దూరదేశంలో నివసించే ఆత్మలు, ఇక్కడకు వచ్చి పాత్రను అభినయిస్తారు. 84 జన్మల పాత్రను తప్పకుండా అభినయించాలి. వారు 84 లక్షల యోనులని అంటారు. ఎంతటి గాఢాంధకారంలో ఉన్నారు. 5 వేల సంవత్సరాల క్రితం మనము దేవీ దేవతలుగా ఉండేవారమని ఇప్పుడు పతితులుగా అయ్యామని మీకు తెలుసు. హే పతితపావనా! రండి, మమ్ములను పావనంగా చేయమని మహిమ కూడా చేస్తారు కానీ అర్థం చేసుకోలేరు. ఇప్పుడు తండ్రి స్వయంగా మనలను పావనంగా చేసేందుకు వచ్చారు. రాజయోగాన్ని నేర్పిస్తున్నారు. చదువు లేకుండా ఎవ్వరూ ఉన్నత పదవిని పొందలేరు. తండ్రి మనలను చదివించి నరుని నుండి నారాయణునిగా తయారు చేస్తారని మీకు తెలుసు. ముఖ్య ఉద్ధేశ్యము ఎదురుగా ఉంది. ప్రజా పదవి ముఖ్య ఉద్ధేశ్యము కాదు. చిత్రము కూడా లక్ష్మీనారాయణులదే ఉంది. ఇలాంటి చిత్రాలను ఉంచి ఎక్కడైనా చదివిస్తారా? మీ బుద్ధిలో పూర్తి జ్ఞానమంతా ఉంది. మనము 84 జన్మలు తీసుకొని పతితులుగా అయ్యాము. మెట్ల(సీఢీ) చిత్రం చాలా బాగుంది. ఇది పతిత ప్రపంచం కదా. ఇందులో సాధు సత్పురుషులందరూ వచ్చేస్తారు. పతితపావనా! రండి, అని వారు స్వయంగా పాడుతూ ఉంటారు. పతిత ప్రపంచాన్ని పావన ప్రపంచమని అనరు. కొత్త ప్రపంచం పావన ప్రపంచం. పాత పతిత ప్రపంచంలో పావనులెవ్వరూ ఉండరు కనుక మీకు ఎంత నషా ఉండాలి! మనము గాడ్‌ఫాదర్లీ స్టూడెంట్స్. ఈశ్వరుడు మనలను చదివిస్తున్నారు. తండ్రి వచ్చి పేదవారినే చదివిస్తారు. పేదవారి వస్త్రాలు మొదలైనవి మురికిగా ఉంటాయి

కదా. ఇప్పుడు మీ ఆత్మ చదువుతుంది కదా. ఇది పాత శరీరం అని ఆత్మకు తెలుసు. దీనికి తక్కువ వెల కలిగిన వస్త్రాలను ధరింపజేసినా పర్వాలేదు. ఇందులో డ్రస్సు మొదలైనవి మార్చుకోవడం లేక ఆడంబరం చేసుకునే మాట లేదు. డ్రస్సుతో ఏ సంబంధమూ లేదు. తండ్రి ఆత్మలను చదివిస్తారు. శరీరం పతితంగా ఉంది. దీని పై ఎంత మంచి వస్త్రాలను ధరించినా, ఆత్మ-శరీరం రెండూ పతితంగానే ఉన్నాయి కదా. కృష్ణుని శ్యామ వర్ణంలో చూపిస్తారు కదా. వారి ఆత్మ-శరీరం రెండూ నల్లగా ఉండేవి. పల్లెటూరి బాలునిగా ఉండేవాడు. మీరందరూ పల్లె పిల్లలే. ప్రపంచంలో మనుష్య మాత్రులందరూ అనాథలుగా ఉన్నారు. తండ్రిని తెలుసుకోలేదు. హద్దులోని తండ్రి అందరికీ ఉన్నారు. బేహద్ తండ్రి బ్రాహ్మణులైన మీకు మాత్రమే లభించారు. ఇప్పుడు బేహద్ తండ్రి మీకు రాజయోగాన్ని నేర్పిస్తున్నారు. భక్తి మరియు జ్ఞానము. భక్తి ఎప్పుడు అంత్యమవుతుందో అప్పుడు తండ్రి వచ్చి జ్ఞానాన్ని ఇస్తారు. ఇది అంతిమ సమయం. సత్యయుగంలో ఇవేవీ ఉండవు. ఇప్పుడు పాత ప్రపంచ వినాశనం సమీపంగా ఉంది. పావన ప్రపంచాన్ని స్వర్గమని అంటారు. చిత్రాలలో ఎంతో స్పష్టంగా అర్థం చేయించబడుతుంది. రాధా-కృష్ణులే మళ్ళీ లక్ష్మీనారాయణులుగా అవుతారు. ఇది కూడా ఎవ్వరికీ తెలియదు. ఇరువురూ వేరు వేరు రాజధానులకు చెందినవారని మీకు తెలుసు. మీరు స్వర్గంలో స్వయంవరాన్ని కూడా చూశారు. పాకిస్థాన్‌లో మిమ్ములను సంతోషపరచేందుకు ఇవన్నీ ఉండేవి, అన్ని సాక్షాత్కారాలు జరిగేవి.

మనము రాజయోగాన్ని నేర్చుకుంటున్నామని మీకు తెలుసు. ఇది ఎప్పుడూ మర్చిపోరాదు. భలే వంట పని చేసేవారైనా లేక పాత్రలు కడిగేవారైనా చదివేది ఆత్మలే కదా. ఇక్కడ అందరూ వచ్చి కూర్చుంటారు కనుక గొప్ప-గొప్ప వ్యక్తులు రారు. ఇక్కడ అందరూ పేదవారే ఉన్నారని అనుకుంటారు కనుక వారు వచ్చేందుకు సిగ్గు పడతారు. తండ్రి పేదల పెన్నిధి. కొన్ని సేవాకేంద్రాలలో పాకీవారు కూడా వస్తారు. కొందరు ముసల్మాన్లు కూడా వస్తారు. తండ్రి చెప్తారు- దేహ ధర్మాలనన్నిటినీ వదిలేయండి. మేము గుజరాతీలం, మేము ఫలానా - ఇదంతా దేహాభిమానం. ఇక్కడ పరమాత్మ ఆత్మలను చదివిస్తున్నారు. తండ్రి చెప్తున్నారు - నేను సాధారణ తనువులోనే వచ్చాను. సాధారణమైనవారి వద్దకు సాధారణంగానే వస్తాను. ఇతను వజ్రాల వ్యాపారిగా ఉండేవాడని మీకు తెలుసు. కల్పక్రితం కూడా నేను సాధారణ వృద్ధ తనువులో వస్తానని చెప్పానని తండ్రి స్వయంగా గుర్తు చేయిస్తున్నారు. ఇతని అనేక జన్మల అంతిమ జన్మలో నేను ఇతనిలో ప్రవేశిస్తాను. 'నీకు నీ జన్మల గురించి తెలియదు' అని ఇతనికి చెప్తారు. కేవలం ఒక్క అర్జునునికే గుర్రాల రథంలో కూర్చొని జ్ఞానము ఇవ్వలేదు కదా. దానిని పాఠశాల అని అనరు కదా. అది యుద్ధ మైదానం. ఇది ఒక చదువు. పిల్లలు చదువు పై పూర్తి గమనముంచాలి. మనము

పూర్తిగా చదువుకొని డబల్ కిరీటధారులుగా అవ్వాలి. ఇప్పుడు ఏ కిరీటమూ లేదు. భవిష్యత్తులో డబల్ కిరీటధారులుగా అవ్వాలి. ద్వాపర యుగము నుండి ప్రకాశం వెళ్లిపోతుంది కనుక సింగిల్ కిరీటముంటుంది. సింగిల్ కిరీటధారులు, డబల్ కిరీట ధారులను పూజిస్తారు. ఈ గుర్తు కూడా తప్పకుండా ఉండాలి. బాబా చిత్రాల గురించి డైరెక్షన్స్ ఇస్తూ ఉంటారు కనుక చిత్రాలు తయారుచేసే వారు మురళీ పై చాలా గమనమివ్వవలసి ఉంటుంది. చిత్రాల పై ఎవరికైనా అర్థం చేయించడం చాలా సహజమౌతుంది. కాలేజీలో మ్యాపు చూపించి యూరోప్ ఆ వైపుంది, ఐలాండ్ ఈ




వైపుంది, లండన్ ఇక్కడుంది అని చెప్పినప్పుడు బుద్ధిలో కూర్చుంటుంది. మ్యాపే చూడకుంటే యూరోప్ ఎక్కడుందో వారికెలా తెలుస్తుంది. మ్యాపు చూడడం ద్వారా వెంటనే బుద్ధిలోకి వస్తుంది. పైన పూజ్య డబల్ కిరీటధారి దేవీదేవతలున్నారని ఇప్పుడు మీకు తెలుసు. మళ్ళీ క్రిందకు వచ్చినప్పుడు పూజారులుగా అవుతారు. మెట్లు దిగుతారు కదా. ఈ మెట్ల చిత్రము అర్థం చేసుకునేందుకు చాలా సహజమైనది. ఈ చిత్రాన్ని ఎవరైనా అర్థము చేసుకోగలరు కానీ కొందరి బుద్ధిలో ఏమీ కూర్చోదు. వారి భాగ్యమే అలా ఉంటుంది. స్కూలులో పాస్ అయ్యేవారు, ఫెయిల్ అయ్యేవారు ఉండనే ఉంటారు. భాగ్యంలో లేకుంటే పురుషార్థం కూడా జరగదు. అనారోగ్యం వస్తుంది, చదవలేరు. కొందరు పూర్తిగా చదువుతారు. కానీ అది దైహిక విద్య. ఇది ఆత్మిక విద్య. దీని కొరకు బంగారు(పారస) బుద్ధి అవసరం. సదా పవిత్రమైన బంగారం వంటి బాబాను స్మృతి చేస్తే మీ ఆత్మ బంగారుగా(సతోప్రధానంగా) తయారవుతుంది. వీరు పూర్తి రాతి బుద్ధి వారని అంటారు. అక్కడ అలా అనరు. అది స్వర్గము. భారతదేశం స్వర్గంగా ఉండేదని

మర్చిపోయారు. ఇక్కడ కూడా ఎక్కడైనా ప్రదర్శనీలలో అర్థం చేయించవచ్చు మళ్ళీ రిపీట్ కూడా చేయించవచ్చు. ప్రొజెక్టరులో ఇది సాధ్యం కాదు. మొట్టమొదట ఈ త్రిమూర్తి, లక్ష్మీ నారాయణులు మరియు మెట్ల చిత్రాలు చాలా అవసరం. ఈ లక్ష్మీనారాయణుల చిత్రంలో పూర్తి 84 జన్మల జ్ఞానము వచ్చేస్తుంది. పిల్లలకురోజంతా ఇదే చింతన నడుస్తూ ఉండాలి. ప్రతి సెంటరులో ముఖ్య చిత్రాలు తప్పకుండా ఉంచాలి.చిత్రాల పై తెలిపిస్తే బాగా అర్థం చేసుకోగలరు. బ్రహ్మ ద్వారా ఈ రాజధాని స్థాపనౌతూ ఉంది. మనము ప్రజాపిత బ్రహ్మ సంతానమైన బ్రహ్మకుమారీ - బ్రహ్మకుమారులము. మొదట మనము శూద్ర వర్ణంలో ఉండేవారము. ఇప్పుడు బ్రాహ్మణ వర్ణానికి చెందినవారిగా అయ్యాము. మళ్ళీ దేవతలుగా అవ్వాలి. శివబాబా మనలను శూద్రుల నుండి బ్రాహ్మణులుగా చేస్తారు. మన ముఖ్య ఉద్ధేశ్యం ఎదురుగా ఉంది. ఈ లక్ష్మీనారాయణులుస్వర్గానికి యజమానులుగా ఉండేవారు. మళ్ళీ వీరు మెట్లు ఎలా దిగారు. ఎలా ఉన్నవారు ఎలా తయారవుతారు! ఒక్కసారిగా బుద్ధూల(మూర్ఖుల) వలె అయిపోతారు. ఈ లక్ష్మీనారాయణులు భారతదేశంలో రాజ్యము చేసేవారు. ఈ విషయం భారతవాసులకు తెలియాలి కదా. తర్వాత ఏమయింది? వారు ఎక్కడకు వెళ్లారు? వారి పైన ఎవరైనా విజయం పొందారా? వారుయుద్ధంలో ఎవరినైనా ఓడించారా? వారు ఎవరి పైనా గెలుపొందలేదు, ఓడిపోలేదు. ఇదంతా పూర్తిగా మాయ విషయం. రావణ రాజ్యం ప్రారంభమౌతూనే 5 వికారాలలో పడి రాజ్యాన్ని పోగొట్టుకున్నారు. మళ్ళీ 5 వికారాల పై విజయం పొందడం వలన అలా అవుతారు. ఇప్పుడు రావణరాజ్య ఆడంబరముంది. మనము గుప్త రీతిలో మన రాజధానిని స్థాపన చేస్తున్నాము. మీరు ఎంత సాధారణంగా ఉన్నారు! చదివించేవారు ఎంత ఉన్నతాతి ఉన్నతమైనవారు. నిరాకార తండ్రి పతిత శరీరంలో వచ్చి పిల్లలను ఇలా(లక్ష్మీనారాయణులుగా) తయారు చేస్తారు. దూరదేశం నుండి పతిత దేశంలో, పతిత శరీరంలో వస్తారు. తండ్రి(శివబాబా) స్వయం లక్ష్మీనారాయణులుగా అవ్వరు. పిల్లలైన మిమ్ములను తయారుచేస్తారు. కానీ అలా తయారయ్యేందుకు పూర్తి పురుషార్థం చేయరు. రాత్రింబవళ్ళు చదవాలి, చదివించాలి. తండ్రి రోజురోజుకు చాలా సహజమైన యుక్తులు తెలియజేస్తూ ఉంటారు. లక్ష్మీనారాయణులు 84 జన్మలు ఎలా తీసుకున్నారని వారితోనే ప్రారంభించాలి. వారు మళ్ళీ అంతిమ జన్మలో చదువుతున్నారు. తర్వాత వారి రాజ్యవంశము తయారౌతుంది. ఇవన్నీ చాలా అర్థము చేయించవలసిన విషయాలు. చిత్రాలను తయారుచేసేందుకు బాబా డైరెక్షన్లు ఇస్తూ ఉంటారు. ఎవరైనా ఏదైనా చిత్రాన్ని తయారుచేస్తే వెంటనే బాబా వద్దకు పరుగెత్తి రావాలి. బాబా వాటిని సరిదిద్ది అన్ని డైరెక్షన్లు ఇస్తారు.

నేను రాజాధి రాజును కనుక మీ హుండీ నిండిపోతుందని తండ్రి అంటారు. ఏ విషయం గురించీ చింత లేదు. లెక్కలేనంతమంది పిల్లలున్నారు. ఎవరితో హుండీ

నింపవచ్చో బాబాకు తెలుసు. జైపూర్‌ను జోరుగా పైకెత్తాలనే ఆలోచన బాబాకుంది. అక్కడే హఠయోగుల మ్యూజియం ఉంది. మీ రాజయోగ మ్యూజియం కూడా ఎంత బాగా తయారవ్వాలంటే అందరూ వచ్చి చూడాలి. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము :-

1. పవిత్రమైన జ్ఞానాన్ని బుద్ధిలో ధారణ చేసేందుకు మీ బుద్ధి రూపీ పాత్రను బంగారు వలె తయారు చేసుకోవాలి. స్మృతి ద్వారానే బుద్ధి బంగారుగా అవుతుంది.
2. ఇప్పుడు మీరు బ్రాహ్మణులుగా అయ్యారు కనుక శూద్రతనపు అలవాట్లన్నీ సమాప్తం చేసుకోవాలి. చాలా రాయల్‌గా ఉండాలి. మేము విశ్వానికి యజమానులుగా అవుతున్నామనే నషాలో ఉండాలి.

వరదానము :- " మీ దృష్టి మరియు వృత్తుల పరివర్తన ద్వారా సృష్టిని పరివర్తన చేసే సాక్షాత్కార మూర్తి భవ "

మీ వృత్తిని పరివర్తన చేసుకోవడం ద్వారా మీ దృష్టిని దివ్యంగా చేసుకోండి. తద్వారా అనేకమంది ఆత్మలు తమ యదార్థమైన రూపం. యదార్థమైన ఇల్లు మరియు రాజధానిని చూస్తారు. ఇలా యదార్థమైన సాక్షాత్కారం చేయించేందుకు వృత్తిలో కొంచెం కూడా దేహాభిమానం యొక్క చంచలత ఉండరాదు. కనుక వృత్తిని సరిదిద్దుకొని దృష్టిగా దివ్యంగా చేసుకోండి. అప్పుడే సృష్టి పరివర్తన అవుతుంది. చూచేవారు ఇవి కనులు కాదు ఇంద్రజాలపు డబ్బీలని అనుభవం చేస్తారు. ఈ కనులు సాక్షాత్కారం చేయించే సాధనాలుగా అవుతాయి.

స్లోగన్ :- " సేవ చేయాలనే ఉమంగ-ఉత్సాహాలతో పాటు, బేహద్ వైరాగ్య వృత్తియే సఫలతకు ఆధారం "

-: ఓంశాంతి :-